K&R RAIL Engineering Ltd.
(Formerly Known as AXIS RAIL INDIA LIMITED)
CIN: L45200AP1983PLC082576

Corporate office
12-5-34 35/1, Vijaypuri
South Lallaguda
Secunderabad - 500 017,
Telangana, INDIA.

+91 40 27017617
+91 40 27000499
+91 40 27017660
+91 40 27001295

Date: 29/01/2021

To,
BSE Limited
Deputy General Manager
Corporate Relationship Department
151 Floor, New Trading Ring,
Rotunda Building, P.J.Towers,
Dalal Street,
Mumbai-400 00 I

**Sub: Compliance under Regulation 47 of the SEBI {Listing. Obligations and Disclosure Requirements) Regulations, 2015 (hereinafter referred to as 'Listing Regulations')**

Dear Sir/Madam,

Dear Sir, Pursuant to Regulation 47 of the Listing Regulations, please find enclosed copies of newspaper notices informing about the meeting of Board of Directors of the Company to be held on Friday, February 12th 2021 published in the newspapers .

This is for your information and record.

**Yours faithfully,**
**For & on Behalf of K&R RAIL ENGINEERING LIMITED**
**(Formerly Known as Axis Rail India Limited)**

**AMIT BANSAL**
**DIRECTOR**
**DIN:06750775**
**R/O: 7-112, FLAT NO. 209, KESHAVANAGAR COLONY, APARNA OOSMAN EVEREST, METTUGUDA, SECUND ERABAD, HYDERABAD 500017**

# నేతాజీ

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | గురువారం 28-01-2021 | ఎడిటర్ : కె . నాగమణి | సంపుటి: 08 సంచిక : 97 పేజీలు : 4 వెల : రూ. 1-00


## అద్వాన్నంగా పీఆర్సీమాజీ మంత్రి చిన్నారెడ్డి

హైదరాబాద్ జనవరి27,(న్యూస్‌పల్స్)ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉద్యోగులు కోపంగా ఉన్నారని పీఆర్సీ నివేదిక తెప్పించాడు కేసీఆర్.రిపబ్లిక్ డేరోజు.. మంచి ఫిట్ మెంట్ ఇస్తారనిఆశపడ్డారు.63%ఫిట్మెంట్ ఉద్యోగులుఅడిగితే 7.5 %ఫిట్మెంటా అని మాజీమంత్రి చిన్నారెడ్డివిమర్శించారు. ఉమ్మడిరాష్ట్రంలోనే రోశయ్య సీఎంగాఉన్నప్పుడే 35%ఫిట్మెంట్ఇచ్చారు.11వపీఆర్సీ అద్వాన్నంగా సిఫారసుచేసింది. 43%కంటే 10 % ఎక్కువ ఫిట్ మెంట్ ఇస్తేనే మంచిది .లేదంటే ఉద్యోగ..ఉపాధ్యాయులకు అండగాపోరాటంచేస్తాం. తెరాస ఉద్యోగులతో చెలగాటంఆడుతుంది.కేంద్రం..ఉద్యోగులఆదాయపన్నుపరిమితి 10 లక్షలకుపెంచాలి.యూనివర్సిటీలల్లో విద్యానాణ్యతపడిపోయింది. ఖాళీలు వెంటనే భర్తీ చేయాలి. విద్యావ్యవస్థ రాష్ట్రంలో నాశనం అయ్యిందని అయన అన్నారు.

## యాదాద్రి పనులను పరిశీలించిన మంత్రి వేముల

యాదాద్రి భువనగిరి జనవరి 27 (న్యూస్ పల్స్)యాదాద్రి అభివృద్ధి పనులను రోడ్డు, భవనాల శాఖ మంత్రి వేముల.ప్రశాంత్ రెడ్డి బుధవారం ఉదయం పరిశీలించారు. అభివృద్ధి పనుల పరిశీలనలో భాగంగా కొండ కింద గండి చెరువు వద్ద నూతనంగా నిర్మిస్తున్న కల్యాణ కట్ట, పుష్కరిణి, అన్న ప్రసాద వితరణ భవనం, దీక్షాపరుల మండప నిర్మాణ పనులను మంత్రి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి.సునీత మహేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనితారామచంద్రన్, సీఎంవో భూపాల్ రెడ్డి, వైటీడిఏ వైస్ చైర్మన్ కిషన్ రావు పాల్గొన్నారు.

# పిఆర్సీ నివేదికపై భగ్గుమంటున్న ఉద్యోగులు

హైదరాబాద్, జనవరి 27, (న్యూస్‌పల్స్)తెలంగాణ ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన పీఆర్సీ నివేదికపై టీఎన్జీవో నేతలు అసంతృప్తి వ్యక్తం చేశారు. టీఎన్జీవో అధ్యక్షుడు రాజేందర్... మాట్లాడుతూ పీఆర్సీ నివేదిక ఉద్యోగుల వ్యతిరేకనివేదికగాపేర్కొన్నారు. ఈవ్యవహారం కొండనుతవ్వి ఎలుకను పట్టినట్టుగా ఉందంటూ ఆయన ఎద్దేవా చేశారు. ఉద్యోగుల మనోభావాలను దెబ్బతీశారని మండిపడ్డారు. త్రీ మెన్‌కమిటీతో చర్చలు జరిపేదిలేదని కుండబద్దలు కొట్టారు టీఎన్జీవోఅధ్యక్షుడు. కేవలం సీఎంతో కలవాలని ఆయన అడుగుతున్నారు.కేసీఆర్‌ను కలిసి 63 శాతం ఫిట్‌మెంట్ అడుగుతామన్నారు. ఆర్థిక మాంద్యం ఉందని 30నెలలుగా అర్థంచేసుకుని ఓపిక పట్టామన్నారు. కానీ, పీఆర్సీ కమిటీ నివేదిక ఉద్యోగుల ఆశలమీద నీళ్లు చల్లిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం విడుదలచేసిన పీఆర్సీ నివేదికలో 7.5 శాతం ఫిట్‌మెంట్‌ను సిఫార్సుచేసింది పీఆర్సీకమిషన్..కనీసవేతనం రూ.19వేలు ఇవ్వాలని సూచించింది.ఉద్యోగులపదవివిరమణ వయస్సు 60 ఏళ్లకు పెంచాలనిసిఫార్సు చేసింది.ఇక,హెచ్‌ఆర్ఏను తగ్గిస్తూప్రభుత్వానికి సూచనలు చేసిన పీఆర్సీ.

హెచ్‌ఆర్‌ఏలో కూడా బాగా కోతపెట్టింది పీఆర్సీ. 30 శాతం హెచ్‌ఆర్ఏ ఉన్న చోట 24 శాతానికి.. 20 శాతం ఉన్న చోట 17శాతానికి.. 14.5 శాతంగా ఉన్న చోట 13 శాతానికి, 12 శాతంగా ఉన్న దగ్గర 11 శాతానికి తగ్గించారు. మరోవైపు ఎన్జీవోల పిల్లల ట్యూషన్ ఫీ రియింబర్స్ మెంట్ కూడా లేదని స్పష్టం చేసింది. గ్రాట్యూటీ పరిమితి రూ. 12 లక్షల నుంచి రూ.16 లక్షలకు పెంచింది ప్రభుత్వం. శిశు సంరక్షణ సెలవులు 90 నుంచి 120రోజులకు పెంచింది. సీపీఎస్‌లో ప్రభుత్వ వాటా 14 శాతానికి పెంచాలని నిర్ణయించింది. 2018జులై 1 నుంచి ఈ వేతన సవరణ అమలుకు కమిషన్ సిఫార్సు చేసింది.

అయితే పీఆర్సీ నివేదికపై ఉద్యోగ సంఘాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. మరోవైపు పీఆర్సీ ఈ నివేదికపై ఉద్యోగ సంఘాలతో అధికారులు చర్చించనున్నారు. ప్రస్తుతం ఉద్యోగుల చూపు మొత్తం సర్కారు ప్రకటనకోసం చూడాల్సి ఉంటోంది. ఎందుకంటే పీఆర్సీ నివేదిక రావడంతో ఈ రోజు సాయంత్రం 5 గంటలకు ఉద్యోగ సంఘాల నేతలతో త్రీమెన్ కమిటీ చర్చించనున్నారు. అనంతరం రేపు లేదా ఎల్లుండి సీఎం కేసీఆర్‌తో సమావేశం అయ్యేందుకు ఉద్యోగసంఘాల నేతలు సిద్ధంకానునన్నారు. సీఎం కేసీఆర్‌తోనే చర్చిస్తేనే మెరుగైన ఫిట్మెంట్ వస్తుందని భావిస్తున్నారు.

# మత్స్యకారుల అభివృద్ధికి కార్యక్రమాలు

హైదరాబాద్ జనవరి 27, (న్యూస్ పల్స్)మత్స్యకారుల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని, వారికి మేలు జరిగే విధంగా అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం మాసాబ్ ట్యాంక్ లోని తన కార్యాలయంలో వివిధ జిల్లాలకు చెందిన గంగపుత్ర సంఘం ప్రతినిధులు మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో మత్స్యకారులను పట్టించుకున్న నాధుడే లేడని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో మత్స్య రంగ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేయడం జరిగిందని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఉచితంగా చేప పిల్లలను, రొయ్య పిల్లలను పంపిణీ చేస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. మత్స్యకారులు ఆర్ధికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలనేదే ముఖ్యమంత్రి ఆలోచన అని అన్నారు. రాష్ట్రం ఏర్పడక ముందు మత్స్యకార సొసైటీ లలో ఇతర వర్గాల వారుసభ్యులుగా ఉన్నారని, తెలంగాణ వచ్చిన తర్వాత మత్స్యకారులకు మాత్రమే సభ్యత్వాలు



కల్పించిన విషయాన్ని వివరించారు. వంశపారంపర్యంగా తాము చేపల వేటను వృత్తిగా చేసుకొని జీవనం సాగిస్తున్నామని, గంగపుత్రులు ఉన్న చోట్ల ఇతరులకు సభ్యత్వాలు కల్పించవద్దని మంత్రి ని పులువురు గంగపుత్రులు కోరారు. దీనికి స్పందించిన మంత్రి మాట్లాడుతూ మత్స్యకారుల హక్కులకు భంగం కలగకుండా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో నూతనంగా భారీ నీటి ప్రాజెక్టుల నిర్మాణంతో అపారమైన నీటి వనరులు అందుబాటులోకి వచ్చాయని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన ఉచితంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమంతో మత్స్య సంపద కూడా భారీగా పెరిగిందని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలతో మత్స్యకారులు ఎంతో సంతోషంగా ఉన్నారని అన్నారు. ఆయా వర్గాలకు చెందిన మత్స్యకారులు తమ తమ సమస్యలను ప్రభుత్వానికి విన్నవించిన ఎడల ఆయా సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి వారి సమస్యల పరిష్కారానికి అన్ని చర్యలను తీసుకుంటామని మంత్రి వారికి వివరించారు. ఎంతో కాలంగా ఉన్న సమస్యలను పరిష్కరించిన అనంతరం నూతన సొసైటీల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని మంత్రి వారికి వివరించారు. మత్స్యకారుల అభివృద్ధి కోసం అనేక పథకాలను అమలు చేస్తూ తమకు అండగా నిలిచిన తెలంగాణ ప్రభుత్వానికి గంగాపుత్ర సంఘం ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రతి పోలీస్ మహిళ ఓ స్టార్

హైదరాబాద్, జనవరి 27, (న్యూస్ పల్స్)హైదరాబాద్ ఫిల్మ్ నగర్‌లో పోలీసుల ఆధ్వర్యంలో 'షి పాహి' కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సినీనటి అనుష్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మహిళాభద్రతా అదనపుడీజీ స్వాతి లక్రా, సైబరాబాద్ సీపీ సజ్జనార్, షీ టీమ్స్ డీసీపీ అనసూయతో కలిసి సైబరాబాద్ డయల్ 100 క్విక్ రెస్పాన్స్ వాహనాలను అనుష్క ప్రారంభించారు. ఫ్రీ షి షటిల్ బస్‌లను అనుష్క, అడిషనల్ డీజీ స్వాతి లక్రా, సైబరాబాద్ సీపీ సజ్జనార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పెద్దసంఖ్యలో మహిళాపోలీస్ అధికారులుపాల్గొన్నారు.

సందర్భంగా సజ్జనార్ మాట్లాడుతూ సైబరాబాద్‌లో 750 మహిళా పోలీసులు ఉన్నారన్నారు. కయానువాల్ మిాట్‌లాగా ఈ కార్యక్రమంఏర్పాటుచేశామని తెలిపారు. "షీ పాహి" కార్యక్రమం ఏర్పాటుద్వారా మహిళ సిబ్బందిలో స్ఫూర్తినింపుతామని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం 33 శాతం మహిళలకు రిజర్వేషన్ ఇచ్చిందన్నారు. సీనియర్ ఆఫీసర్స్ లో 50 శాతం మహిళలు ఉన్నారన్నారు. మహిళసిబ్బందికి కేసుల దర్యాప్తులో ప్రత్యేకశిక్షణ ఇస్తున్నట్లుగా సీపీ తెలిపారు.

సైబరాబాద్‌లో మహిళా సిబ్బంది అద్భుతంగా పనిచేస్తున్నారన్నారు. ఉమెన్ సిబ్బందికి ప్రతి ఒక్కరికీ రానున్న రోజుల్లో డ్రైవింగ్ పై తప్పనిసరిగా శిక్షణ ఇస్తామని అన్నారు. ట్రాఫిక్ లో సైతం మహిళ సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారు. ప్రతి ఒక పోలీస్ శాఖలో ఉన్న మహిళలు ముందుకు దూసుకు వెళ్తున్నారని, అందుకే ప్రతి రంగంలోనూ మహిళలు తమ సత్తా చూపించి మరొకరికి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు.ప్రతి మహిళ పోలీస్ సిబ్బంది ఒక స్టార్ అంటూ కొనియాడారు అనుష్క. మేము తెరపైన మాత్రమే నటించి స్టార్‌గా నిలిచిపోతామన్నారు.

కానీ ప్రజల కోసం, వారి భద్రత కోసం ప్రతి నిమిషం రక్షిస్తూ విధులు నిర్వహించే ప్రతి ఒక్క పోలీస్ ఒక స్టార్ అని అన్నారు స్వీటి. ముఖ్యంగా కరోనా విజృంభిస్తున్న సమయంలో పోలీసులు చాలా బాగా పని చేశారని కొనియాడారు. వారందరికీ వందనాలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల కు పిలిచినందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఇంతమంది మహిళాపోలీసులు ఉన్నందుకు చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. షి పాహి అనే పేరు పెట్టడం చాలా బాగుందని మెచ్చుకున్నారు.

# సీఎం ఇచ్చిన హామీలు నెరవేరలేదు

మహబూబ్ నగర్ జనవరి 27, (న్యూస్ పల్స్)హిందువుల వందల సంవత్సరాల కల అయోధ్యలో రామ మందిర నిర్మాణంతో నెరవేరబోతుంది. పార్టీలకతీతంగా 2023వరకు మందిర నిర్మాణం పూర్తవుతుంది. మందిర నిర్మాణంతో దేశంలో శాంతి నెలకొని,అభివృద్ధి జరిగి అగ్రరాజ్యాలకు పోటీగా దేశం ముందుకు వెళ్తుందని ఆశిస్తున్నానని బీజేపీ నేత డీకే ఆరుణ అన్నారు. తెరాస ఏడు సంవత్సరాల పాలనలో నారాయణపేట నియోజకవర్గ పరిధిలో ఒక్క ఎకరాకు నీరు అందించలేదు. అభివృద్ధి కోసం ఎమ్మెల్యే పార్టీ మారినా ఇంకా ఇక్కడ వలసలు కొనసాగుతున్నాయి. నారాయణపేట జిల్లా కు సాగునీటి విషయంలో సీఎం ఇచ్చిన హామీలు నెరవేరలేదు. కానీ ఇక్కడున్న ఎమ్మెల్యేలకు మాత్రం సీఎం ను అడిగే ధైర్యం చేయటం లేదని ఆమె అన్నారు. పాలమూరు ఎత్తిపోతల పథకం ద్వారా ఈ ప్రాంతానికి నీరు రావని తెలిసిన ఎమ్మెల్యేలు కినుక్కు మనటం లేదు. నారాయణపేట ఎమ్మెల్యేది కర్ణాటకనా,లేదా తెలంగాణ నా అర్థం కావడం లేదు. ఆయన కేవలం ఇక్కడ రాజకీయంగా లబ్ది కోసం ఇక్కడున్నారు. జిల్లా వచ్చినా నారాయణపేట ఇంకా అభివృద్ధి చెందలేదు.ఇక్కడకు వచ్చిన సైనిక స్కూల్ కు ,రైల్వే లైన్ కు మోక్ష మెప్పుడో.. కేవలం పాలమూరు ఎత్తిపోతల పథకం కు 0.40టీఎంసీ ల ద్వారా 12.50లక్షల ఎకరాలకు నీరు ఎలా అందిస్తారో అర్థం అవటం లేదు ప్రాజెక్టు కు భూ సేకరణ పూర్తి కాలేదు.. కానీ సీఎం గారు ఈ సంవత్సరంలో ప్రాజెక్టు పూర్తి చేస్తా నంటున్నారని ఆమె అన్నారు.

# ఆర్యూబీ పనులను పరిశీలించిన ఉపసభాపతి

హైదరాబాద్ జనవరి 27 (న్యూస్ పల్స్)తుకారంగేట్ రైల్వే గేటు వద్ద రోడ్డు వంతెన (ఆర్ యు బీ) నిర్మాణంతో దశాబ్దాలుగా స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగిపోతాయని తెలంగాణా ఉప సభాపతి తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. తుకారం గేట్ ఆర్యూబీ ప్రాజెక్ట్ పనులను అయన బుధవారం పరిశీలించారు. పనులు సాగుతున్న తీరుతెన్నులను గమనించారు. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తరవాత పద్మారావు గౌడ్ చొరవతో ఈ ప్రాజెక్ట్‌ను చేపట్టడం జరిగింది. రూ.29 కోట్ల ఖర్చుతో చేపడుతున్న ఈప్రాజెక్ట్ పనుల్లో రాష్ట్ర ప్రభుత్వం రూ.15కోట్లకుపై గా నిధులను ఇప్పటికే మంజూరు చేసింది. అదే విధంగా అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి సైతం ఇప్పటికే నిధులను మంజూరు చేయించినట్లు తీగుల్ల పద్మారావు గౌడ్ ఈసందర్భంగా తెలిపారు. ఎన్నికల కోడ్ పూర్తైన వెంటనే అధికారులతో ఆర్యూబీ ప్రాజెక్ట్ పనులను సమీక్షించనున్నట్లు అయన పేర్కొన్నారు.



### కొడంగల్ అభివృద్ధి పై కేటీఆర్ రేవంత్ రెడ్డి ట్విట్టర్ వార్

# కొడంగల్‌లో వేడెక్కినరాజకీయం:ఎమ్మెల్యే సవాల్

వికారాబాద్ జనవరి 27, (న్యూస్ పల్స్)వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలో గత వారం నుండి రాజకీయం వేడెక్కింది. కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధి లో కొడంగల్ రూపు రేఖలు మారుస్తున్నదని



ఒక దినపత్రికలో వచ్చిన కథనానికి కేటీఆర్ ట్విట్టర్ వేదికగా ఎమ్మెల్యే గారిని అభినందించారు. దానికి రేవంత్ రెడ్డి స్పందిస్తూ నా హయాంలో జరిగిన అభివృద్ధి పనులకు రంగులు వేసి మేము చేశాము అని చెప్పుకుంటున్నారని 2018 తరువాత ఒక్క అభివృద్ధి అయిన జరిగిందా! కొడంగల్ లో పోలేపల్లి ఎల్లమ్మ సాక్షిగా చర్చకు సిద్ధమా అని రేవంత్ రెడ్డి ట్విట్ చేశారు. దీనిపై కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేసి మరీ కొడంగల్ చౌరస్తాలో అంబెద్కర్ సాక్షిగా చర్చకు సిద్ధమా అని రేవంత్ రెడ్డి కి సవాల్ విసిరారు.

దీనికి స్థానిక కాంగ్రెస్, టిఆర్ఎస్ నాయకులు చర్చలకు సవాల్ ప్రతి సవాల్ విసురుకున్నారు నేడు ఇరు పార్టీల స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో కోస్గి శివాజీ చౌరస్తాకు చేరుకున్నారు . ఇరు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడుతుందని ముందస్తుగా గ్రహించిన పోలీసులు అధికారులు భారీ సంఖ్యలో పోలీసులను మోహరించి ముందస్తుగా కాంగ్రెస్ నాయకులను అదుపులోకి తీసుకున్నారు.టిఆర్ఎస్ నాయకులు చర్చలకు సిద్ధంగా ఉన్నాం అంటూ రోడ్ పై బైఠాయించి నిరసన తెలిపారు పోలీసులు టిఆర్ఎస్ నాయకులపై లాఠీ ఛార్జ్ చేసి పోలీస్ వాహనంలో వేరే ప్రాంతానికి తరలించారు.

# రేణుకా చౌదరి పీఏ గల్లంతు

ఖమ్మం, జనవరి 27, (న్యూస్‌పల్స్) సాగర్‌కాల్వలో ఈతకువెళ్లిన రేణుకా చౌదరి ప్రధాన అనుచరుడు,పీఏనున్నా రవి గల్లంతయ్యారు. ప్రతి రోజూ మున్నేరు ఆక్వాడెక్ట్ బ్రిడ్జి వద్ద సాగర్‌కాల్వలోదిగి ఈతకొట్టడం ఆయనకుఅలవాటు. ఈరోజు కూడా బ్రిడ్జి దగ్గర బైక్ నిలిపి ఈతకోసం కాల్వలో దిగిన రవి... ప్రవాహంలో గల్లంతయ్యారు. రవి ఏకబిగిన పది కిలోమీటర్లయినా ఈత కొట్టగలడని.. గుండె పోటు లాంటి సమస్య రావడంతోనే ఆయన గల్లంతయ్యారని భావిస్తున్నారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.సాగర్ కాల్వలో రవి గల్లంతయ్యాడని తెలుసుకున్న రేణుకాచౌదరి ఆందోళనచెందారు.రవితన బిడ్డలాంటోడంటూ ఆమెకన్నీటిపర్యంతమయ్యారు.అతడు క్షేమంగాఇంటికొస్తాడనిఆకాంక్షించారు.ఖమ్మంపోలీస్ కమిషనర్, ఇరిగేషన్అధికారులతోమాట్లాడానని..అవసరమైతే కాలువలోనీటిప్రవహం నిలిపివేయాలని సూచించాననిచెప్పారు. రవికోసం గాలింపుముమ్మరం చేయాలని కోరారు.

# టీఆర్ఎస్ ఎమ్మెల్యేపై నాన్ బెయిలబుల్ వారెంట

హైదరాబాద్, **జనవరి 27, (న్యూస్ పల్స్)**: తెలంగాణ ఉద్యమ



సమయంలో నమోదైన కేసులో టీఆర్ఎస్ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్‌కు ప్రజాప్రతినిధుల కోర్టు బుధవారం నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని డిమాండ్ చేస్తూ 2012 కాజీపేట రైల్వే స్టేషన్ సమీపంలో నిర్వహించిన ఆందోళనలో దాస్యం వినయ్ భాస్కర్‌తో పాటు పెద్ద ఎత్తున ఉద్యమకారులు పాల్గొన్నారు.

ఈ ఘటనలో వినయ్ భాస్కర్‌తో పాటు మరో 8 మందిపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. అయితే ఈకేసులో ఇప్పటి వరకు కోర్టుకు హాజరు కాకపోవడంతో తొమ్మిది మందికి ప్రజాప్రతినిధుల కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది.

# కేటీఆర్ క్యాబినెట్ పై చర్చోపచర్చలు

హైదరాబాద్, జనవరి 27, (న్యూస్ పల్స్)తెలంగాణకి కొత్త సీఎం రాబోతున్నారు. అది కూడా ఎంతో దూరంలో లేదు. గట్టిగా ఒక నెలలోపే సీఎం కేసీఆర్ తన బాధ్యతల నుంచి తప్పుకుని తన కుమారుడు కేటీఆర్ ని సీఎం గా నియమించబోతున్నారు అనే టాపిక్ ఫుల్ హాట్ గా నడుస్తోంది. అయితే.. ఈ విషయంలో కొత్తదనం ఏమీ లేదు. గత మూడు నాలుగు ఏళ్లుగా తిరుగుతున్న వార్తే ఇది. అయితే.. కేటీఆర్ కేబినెట్ లోకి కొత్త మంత్రులు రాబోతున్నారు అనేదే హాట్ టాపిక్ అయింది.నిజమే.. ప్రతి లీడర్ కి ఓ బలం ఉంటుంది. కేటీఆర్ లాంటి ముఖ్యమైన లీడర్ కి తన జట్టు అనే లీడర్స్ కచ్చితంగా ఉంటారు. వారికి న్యాయం చేయాల్సిన అవసరం ఉంటుంది. ఇన్నాళ్లూ తన వెంట ఉంటే.. తను ఏం పట్టించుకోవడం లేదు అనే ఫీలింగ్ కచ్చితంగా వారిలో వస్తుంది.

సీఎం అయిన తర్వాత కూడా మనల్ని పట్టించుకోవడం లేదు అని ఫీల్ కావచ్చు. అందుకే.. అలాంటి వారికి పదవులు ఇవ్వాలని కేటీఆర్ అనుకోవడం మామూలే. కానీ.. ఎలా కుదురుతుంది అన్నదే హాట్ టాపిక్. ఇప్పుడున్న మంత్రుల్లో ఎవరిపైనా ఎలాంటి ఆరోపణలూ లేవు. పోనీ.. కేటీఆర్ కి వ్యతిరేకంగా ఉన్నారా అంటే అదీ లేదు. ముందు ముందు వాళ్లే మా కాబోయే సీఎం కేటీఆర్ అంటున్నారు. కొందరు మినిస్టర్లు కాని వారు కూడా ఫుల్ సపోర్ట్ చేస్తున్నారు.అయితే.. వీరిలో ఎవరిని మంత్రి పదవి వరించబోతుంది అన్నది హాట్ టాపిక్ అయింది. ఒక వేళ.. కేటీఆర్ తన సపోర్టర్లకి.. తన వెంట ఎల్లప్పుడూ నడిచే లీడర్లకీ మంత్రి పదవి ఇస్తే.. తన తండ్రి నియమించిన మినిస్టర్ల పరిస్థితి ఏంటీ అన్నది పాయింట్. వారిని కూడా దూరం పెట్టలేరు. అందరూ తమకంటూ ఓ సీనియార్టీ.. తమకంటూ ఓ కేడర్ ఉన్నవాళ్లే. మినిస్ట్రీల్ని కూడా బానే సక్సెస్ ఫుల్ గా రన్ చేస్తున్నారు. పోనీ ఉన్నవారిని ఉంచి.. కొత్తగా మినిస్టర్లని నియమిద్దాం అంటేనేమో.. లిమిట్ ఆల్రెడీ ఫుల్ గా ఉంది.

కొత్తగా మినిస్టర్ ని నియమించాలి అంటే.. ఉన్న వారిపై వేటు వేయక తప్పదు.. ఇప్పుడెలా అన్నది కాబోయే సీఎం కేటీఆర్ కి పెద్ద సవాల్ గా మారింది. ఉన్న వాళ్లని కాదనలేరు. కొత్త వాళ్లని ఎంకరేజ్ చేయలేరు. బట్.. ఎంతో కొంత మార్పులు చేర్పులు చేసి.. ఒకరిద్దరిపై ఎఫెక్ట్ పడేలా చూసి అయినా.. తన సపోర్టర్లని ఎంకరేజ్ చేయాలి అని చూస్తున్నారు అనే టాక్ రావడంతో ఉన్న మంత్రుల్లో టెన్షన్ మొదలైంది. ఎవరిపై వేటు పడబోతుంది అనే పాయింట్ ఇప్పుడు.. టీఆర్ఎస్ వర్గాలతో పాటు.. అన్ని పార్టీల్లోనూ.. ఇంట్రస్టింగ్ అప్డేట్ అయింది. చూడాలి.. తను సీఎం అయిన తర్వాత.. ఎలా మూవ్ అవుతారో.

# టీ కాంగ్రెస్‌లో అంతర్మథనం...

హైదరాబాద్, జనవరి 27, (న్యూస్ పల్స్)గ్రెస్ అంటే రచ్చ. రచ్చ అంటే కాంగ్రెస్. ఓ కట్టుబాటు అంటూ లేని పార్టీ.. స్వేచ్ఛ మితిమీరి ఉన్న పార్టీ ఏదైనా ఉందీ అంటే.. అది కూడా కాంగ్రెస్ పార్టీనే. అలా కాంగ్రెస్ పార్టీ దశాబ్దాలుగా లాగించుకొస్తోంది. కానీ.. తెలంగాణ కాంగ్రెస్ లో మాత్రం ఇప్పుడు డిసిప్లిన్ అనే మాటే వినిపించకుండా పోతోంది. అసలు యాక్షన్ తీసుకునే నాయకుడే లేకపోవడం.. దారి చూపించే నేత లేకపోవడం కూడా దీనికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది. తాజాగా ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థిని ఫైనల్ చేసే విషయంపై కాంగ్రెస్ పార్టీ తెలంగాణ లీడర్లు భారీ భారీ కసరత్తులు చేస్తున్నారు. కమిటీలు, సమావేశాలు రివ్యూ మీటింగ్ లు మామూలుగా లేవు. గెలిసేది లేదు ఏం లేదు ఎవరో ఒకరిని నియమించుకునే కాడికి..ఎందుకీ లొల్లి అనే కామెంట్లు కూడా బాగానే వినిపిస్తున్నయ్ అలాంటి వారికి.. అద్దిరిపోయే ఆన్సరిచ్చేలాకలిసి కట్టుగామూకుమ్మడిగా నడిచి..గెలిచి చూపించి ఇదీ మా పవర్ అనాలి. కానీ.. కాంగ్రెస్‌లీడర్లు ఏమో..ఒకరికి ఒకరంటే పడక.. ఎవరి ఆన్సర్లువాళ్లిస్తూ లైట్ తీసుకుంటున్నారు. లేదంటేరచ్చకు దిగుతున్నారట. పాపం కాంగ్రెస్ వ్యవహారాల రాష్ట్ర ఇంచార్జ్ ఠాకూర్ కి తలనొప్పి తప్పడం లేదట. ఎమ్మెల్సీ అభ్యర్థిని నియమించమని చెప్పి.. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డితోకమిటీవేశారు ఠాకూర్.ఆయన ఫైనల్‌చేసిన పేరునే.. సోనియాగాంధీ అప్రూవల్‌కోసం పంపిస్తామన్నారు. అయితే ఖమ్మం నల్గొండ వరంగల్అభ్యర్థి విషయంలో మాత్రం ఎటూతేలడం లేదు. ఇక్కడి అభ్యర్థిని ఫిక్స్ చేయాల్సిన బాధ్యత లోకల్ లీడర్లకిఇవ్వడంతో ఇష్యూ అయికూర్చుందిఈ అభ్యర్థి విషయంలో డిస్కషన్ బానే హాట్ హాట్‌గానడిచింది. కోదండరామ్.చెరుకుసుధాకర్ రెడ్డిలకు మద్దతు ఇవ్వకుండా అభ్యర్థిని నియమించాలి అని డిసైడ్అయ్యారు. సీనియర్ల సలహామేరకు అలామూవ్ అవుతున్నారు. కానీ.. ఇక్కడ అభ్యర్థిని డిసైడ్ చేయడం అంటే మామూలు విషయం కాదు. ఇదే విషయంపై సీనియర్ల సలహాలకీ.. రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ లెక్కలకి తేడా కొడుతోంది. ఆయనసమీక్షలు చేస్తుంటే..వీళ్లేమో.. గ్రౌండ్ లెవల్‌కి వెళ్లితెలుసుకుందాం అంటున్నారట. అలాగే.. ఆల్రెడీపేరు డిసైడ్అయిన తర్వాత.. ఇకసమీక్షలు ఎందుకు అంటున్నారట. ఇలాఎవరికి వారే ఎమునా తీరే అన్నట్లు నడుస్తున్నాయిడిస్కషన్లు. ఇక పోతే..సాగర్ రివ్యూ మీటింగ్‌కూడా అలాగేఉంది.అక్కడ ప్రోగ్రెస్ రిపోర్ట్‌పై కూర్చున్నప్పుడు ఇంకెంత హాట్‌గా ఉంటుందో.. ఇంకెంత రచ్చగామారుతుందో చూడాలి.

# గుజరాత్ లో గుండె జారీ...గల్లంతవుతుందా



గాంధీనగర్, జనవరి 27,(న్యూస్‌పల్స్)ప్రధానిసొంత రాష్ట్రమైనగుజరాత్‌లో కాంగ్రెస్ బలంపెంచుకునే ప్రయత్నాలు ప్రారంభించింది. గతఎన్నికల్లో మంచి పెర్ ఫార్మెన్స్ చూపించిన కాంగ్రెస్ ఈసారి అధికారం చేజిక్కించుకోవాలన్న లక్ష్యంతో ఉంది. మరోవైపు ముఖ్యమంత్రి విజయ్ రూపానీ సయితం ఇబ్బందుల్లో ఉన్నారని చెప్పకతప్పదు. ఇతర పార్టీల నుంచి ఎమ్మెల్యేలను చేర్చుకుంటూ బలం పెంచుకునే ప్రయత్నం చేస్తున్నారు. 2022 లో గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అయితే ఈసారి ముఖ్యమంత్రి విజయ్ రూపానీ ఆధ్వర్యంలో ఎన్నికలకు బీజేపీ వెళుతుందా? లేదా? అన్నది ఆసక్తికరంగా మారింది. గత ఎన్నికల్లోనే బీజేపీ చావుతప్పి కన్ను లొట్టపోయినట్లు ఫలితాలను సాధించింది. గుజరాత్ అసెంబ్లీలో మొత్తం 182 స్థానాలుండగా గత ఎన్నికల్లో బీజేపీ 99స్థానాలను సాధించింది. కాంగ్రెస్ఎన్నడూ లేనివిధంగా 77 స్థానాలను సాధించింది.

రాహుల్ గాంధీ ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రచారం నిర్వహించినా అధికారంలోకిరాలేదు.అయినా బీజేపీకి కాంగ్రెస్ గతఎన్నికల్లో చుక్కలు చూపించిందనే చెప్పాలి.ఈసారి ఎన్నికలు మాత్రం ఇందుకు భిన్నంగా ఉండనున్నాయి. ఇప్పటికే బీజేపీ మూడు దశాబ్దాలకు పైగానే అధికారంలో ఉంది. మోదీ ముఖ్యమంత్రి పదవి నుంచి బాధ్యతల నుంచి తప్పుకున్నాక అక్కడ నాయకత్వ సమస్య ప్రారంభమయింది. మోదీ ఇమేజ్ తోనే గత ఎన్నికల్లో ఆ మాత్రం ఫలితాలను సాధించిందని చెప్పాలి. ఈసారి కాంగ్రెస్ పార్టీ మరింత మెరుగైన ఫలితాలను సాధించాలని ఇప్పటి నుంచే ప్రయత్నాలు ప్రారంభించింది. దీంతో సొంత రాష్ట్రంలో ఓటమిని చూపి దేశ వ్యాప్తంగా మోదీ, షాల ఇమేజ్‌ను దించాలన్నది కాంగ్రెస్‌ప్లాన్‌గా ఉంది.దీంతో పశ్చిమబెంగాల్‌ఎన్నికల తర్వాత మోదీ,షా గుజరాత్‌పై ప్రత్యేకదృష్టి పెడతారంటున్నారు. విజయ్‌రూపానిని తప్పించి కొత్తనాయకత్వానికి బాధ్యతలను అప్పగించాలనిభావిస్తున్నారు. లేకుంటేగుజరాత్ చేజారిపోతుందన్నఆందోళన బీజేపీ అగ్రనాయ కత్వంలో బయలుదేరినట్లే కన్పిస్తుంది.కరోనాకట్టడిలోనూ విజయ్‌రూపానీ వైఫల్యంకొట్టొచ్చినట్లు కనపడింది. దీంతో కొత్తనాయకత్వం నేతృత్వంలోనే ఎన్నికలకు వెళ్లాలని బీజేపీ అధినాయకత్వం భావిస్తున్నట్లు సమాచారం. మొత్తం మీద సొంత రాష్ట్రంపై మోదీ, అమిత్ షాలు ఇప్పటి నుంచే దృష్టి పెట్టినట్లు ఉంది.

# తమిళనాట..ఉదయనిధి మాట

చెన్నై, జనవరి 27, (న్యూస్ పల్స్)సాధారణంగా రాజకీయ పార్టీల అధినేతలు వారసులకు తాము ఉండగానే బాధ్యతలను కట్టబెట్టాలని చూస్తారు. కానీ తమిళనాడులో స్టాలిన్ విషయంలో అదిజరగలేదు. కరుణానిధినేతృత్వంలో అనేకసార్లు పార్టీ అధికారంలోకి వచ్చినా స్టాలిన్ మాత్రం ముఖ్యమంత్రి కాలేకపోయారు. కరుణానిధి చివరవరకూ ముఖ్యమంత్రి కుర్చీమీద మమకారాన్ని వదులుకోలేకపోవడమే. కరుణానిధి జీవించి ఉండగా ఆయన కంటే స్టాలిన్ ను కలిసేందుకే ఎక్కువమంది పోటీపడేవారు. అప్పుడు స్టాలిన్‌కు సన్నిహితంగా ఉన్నవారే



నేడు పార్టీలో కీలకంగా మారారు.కరుణానిధి సయమంలో చక్రం తిప్పిన వారు ఇప్పుడు దాదాపు పక్కన ఉన్నారు. ఇప్పుడు స్టాలిన్‌కుకూడా ఒకరకంగా ఇదే సమస్య ఎదురయింది. తన కుమారుడు ఉదయనిధి పెత్తనం పార్టీలో ఎక్కువవుతుంది. స్టాలిన్ ను కలిసే కంటే ఉదయనిధిని కలిస్తే పనిఅయిపోతుందన్న భావన పార్టీలో వ్యక్తమవుతోంది. ఉదయనిధి సినీ హీరో కూడా కావడంతో ఆయన పార్టీకి ప్లస్ గానే చెప్పుకోవాలి. అందుకే ఉదయనిధిని స్టాలిన్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడిగా చేశారు.అయితే ఎన్నికలు సమీపిస్తుండటంతో అనేక మంది నేతలు ఉదయనిధి దగ్గరకు క్యూ కడుతున్నారు. పార్టీలో సీనియర్లను పట్టించుకోకుండా ఉదయనిధి తనకు నమ్మకమైన వారిని చేరదీస్తున్నారు. వారికే టిక్కెట్లు అని చెబుతుండటంతో సీనియర్లు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఈ విషయాన్ని స్టాలిన్ దృష్టికి తీసుకెళ్లేందుకు కొందరు సీనియర్ నేతలు ప్రయత్నించినట్లు తెలిసింది. కానీ ప్రశాంత్ కిషోర్ టీంసర్వే ఆధారంగానే టిక్కెట కేటాయింపు ఉంటుందని స్టాలిన్‌స్పష్టం చేసినట్లు సమాచారం.గతంలోనూ సీనియర్ నేతలకు, ఉదయనిధికి మధ్య అభిప్రాయ బేధాలు తలెత్తాయి. గతంలో జరిగిన నాంగునేరి, విక్రంవాడి ఉప ఎన్నికల్లో డీఎంకే ఓటమికి ఉదయనిధి కారణమని సీనియర్లు, సీనియర్లే కారణమని ఉదయనిధి పరస్పరం ఆరోపించుకున్న సంగతి తెలిసిందే. అప్పటి నుంచే ఉదయనిధి సీనియర్ నేతలంటేనే మండిపడుతున్నారు. ఎక్కువమందికి టిక్కెట్లు ఇప్పించుకుని తన టీం ఉండేలా చూసుకోవాలని ఉదయనిధి ప్రయత్నిస్తున్నారని డీఎంకేలో చర్చ జరుగుతుంది. ఉదయనిధికి చెక్ పెట్టాల్సింది స్టాలిన్ మాత్రమే కావడంతో ఆయనవైపే అందరూ చూస్తున్నారు.

# అధిక ఫీజులపై పేరెంట్స్ మండిపాటు స్కూలు ముందు ఆందోళన

హైదరాబాద్ జనవరి 27 (న్యూస్ పల్స్)నాచారం లోని సుప్రభాత్ మోడల్ హై స్కూల్ లో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు స్కూల్ ముందు ధర్నా నిర్వహించారు మేనేజ్మెంట్ సగం ఫీజు వసూలు చేస్తే బాగుంటుందని అధిక ఫీజు గురించి ఫోన్లు చేసి వేధిస్తున్నారని ఫీజు కట్టాల్సి ఉంది అని చెప్పడంతో కట్టలేని కొంతమంది పేరెంట్స్ స్కూల్ ముందు ధర్నా నిర్వహించారు ప్రభుత్వం జోక్యం చేసుకొని ఈ అధిక ఫీజుల మాఫియాను నిర్మూలించాలని ప్రాధేయ పడుతున్నారు

ఆన్లైన్ క్లాస్ లో చెప్పినప్పటికీ పిల్లలకు అర్థం కావడం లేదని స్కూల్ పూర్తిగా నడిచినప్పుడు పూర్తి ఫీజు చెల్లిస్తామని స్కూల్ లేనప్పుడు సంవత్సరం ఫీజు ఏ విధంగా వసూలు చేస్తారని యాజమాన్యాన్నివిద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నించారు.

# జగిత్యాల ప్రెస్ భవన్ కు 20 గుంటల స్థలం?

జగిత్యాల జనవరి 27 (న్యూస్ పల్స్)జగిత్యాల ప్రెస్ భవన నిర్మాణానికి 20గుంటల స్థలంకేటాయించాలని కోరుతూ కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ టీ. జీవన్ రెడ్డిచేసిన విజ్ఞప్తిమేరకు చర్యలుతీసుకోవాలని కోరుతూ జగిత్యాల కలెక్టర్‌కు ప్రభుత్వంలేఖ రాసింది. చాలాకాలంగా జగిత్యాలజిల్లా పాత్రికేయులు ప్రెస్ భవన్ నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరుతూ ప్రభుత్వానికి విజ్ఞప్తులుచేస్తున్నారు. ఈక్రమంలోనే జగిత్యాలజిల్లా ప్రెస్‌క్లబ్ భవన నిర్మాణానికి స్థల పరిశీలన చేయాలని జిల్లా కలెక్టర్ కు ప్రభుత్వం లేఖ రాయడం పట్ల జగిత్యాల జిల్లా జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కొత్త గేమ్ కు తెరతీస్తున్న గులాబీ

అదిలాబాద్, జనవరి 27, (న్యూస్ పల్స్)ఒక్కో ఎన్నికల్లో టీఆర్ఎస్ కి బీజేపీ షాకిస్తుండటంతో రివర్స్ ఎటాక్ కి సిద్దమైంది గులాబీ దళం. ఏ చిన్న అవకాశన్ని వదులుకోకుడదని ఫిక్సయింది. కోల్ బెల్ట్‌లో రాజకీయ పరిస్థితులు అనుకూలంగా లేవని భావించిన టీఆర్ఎస్ తమ పార్టీ నుంచి బీజేపీలో చేరిన నేతల పై ఫోకస్ పెట్టింది. రాత్రికి రాత్రే బీజేపీ యూనియన్ నేతతో రాజీనామా చేయించి కొత్త గేమ్ కి తెర తీసింది..2017లో జరిగిన ఎన్నికల్లో టిఆర్ఎస్ అనుబంధ తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం విజయం సాధించింది. 11 డివిజన్లకు గాను 9 స్థానాలను కైవసం చేసుకుని ఏక పక్ష విజయాన్ని నమోదు చేసుకుంది. గత ఏడాది ఏప్రిల్ లోనే గడువు ముగియడంతో ఇప్పటికే ఎన్నిక ఆలస్యమయింది. దీంతో ఎన్నికలకు సిద్దమై తిరిగి విజయం సాధించేందుకు టీఆర్ఎస్ వ్యూహాలకు పదును పెడుతుంది. సింగరేణిలో భారతీయ మజ్దూర్ సంఘ్ బీఎమ్ ఎస్ కు అధ్యక్షుడిగా ఉన్నారు కెంగర్ల మల్లయ్య. ఏమైందో ఏమో సడెన్‌గా బీఎంఎస్ కు గుడ్‌బై చెప్పారాయన. అంతేకాదు.. సింగరేణిలో యూనియన్లు.. పార్టీల సమీకరణాలు మారబోతున్నాయన్న చర్చ మొదలైంది.టీఆర్ఎస్ అనుబంధ సంస్థ అయిన టీబీజీకేఎస్ లో మొదటి నుంచి కొనసాగుతూ వచ్చారు మల్లయ్య. ఆ సంఘం అధ్యక్షుడు వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డితో పొసగక బయటకు వెళ్లిపోయారు. అనుచరులతో కలిసి కొద్ది నెలల క్రితం బీఎంఎస్ లో చేరారు. ఇది బీజేపీ అనుబంధ కార్మిక సంఘం. ప్రస్తుతం రాష్ట్రంలో బీజేపీ ఊపు కనిపిస్తుండటంతో బీఎంఎస్ పట్ల కార్మికుల్లోనూ ఆదరణ పెరుగుతోంది. ఇలాంటి తరుణంలో మల్లయ్య గుడ్‌బై చెప్పడం ఆ సంస్థ ప్రతినిధులకు షాక్ ఇచ్చినట్టు అయిందట.కోల్ ఇండియాలో జరిగిన మార్పులు కలిసి వస్తాయని బీఎంఎస్ లోని కార్మికలు లెక్కలు వేసుకున్నారట. ఆర్ఎస్ఎస్ నేత, బిఎంఎస్ మాజీ జాతీయ కార్యదర్శి లక్ష్మారెడ్డిని ఆల్ ఇండియా కోల్ ఫెడరేషన్ ఇంఛార్జ్‌గా.. కోల్ ఇండియా వేజ్ బోర్డు మెంబర్‌గా కేంద్ర ప్రభుత్వం నియమించింది. అయితే ఇదే పదవిపై మల్లయ్య ఆశలు పెట్టుకున్నారట. తనకే ఆ పదవి వస్తుందని ఆశించి ఆయన భంగపడ్డారు. తానొకటి తలిస్తే జాతీయ నాయకత్వం మరొకటి చేయడంతో మల్లయ్య మనసు మార్చుకున్నారని సమాచారం.అయితే ఆయన ఎప్పటి నుంచో టీఆర్ఎస్ నేతలతో టచ్‌లో ఉన్నారట. ప్రభుత్వ విప్ బాల్క సుమన్, మంత్రి ఈటెల రాజేందర్‌తోపాటు పలువురు అధికార పార్టీ నేతలతో నిత్యం మల్లయ్య మాట్లాడుతున్నట్టు బీఎంఎస్ ఆరోపిస్తోంది. టీఆర్ఎస్ నుంచి ఆయన ఎలాంటి హామీ పొందారు ఆయన పార్టీకి ఏం చెప్పారు అన్నది ఇప్పుడు మిస్టరీగా ఉందట.

# మంత్రి ఆశీషులతో ఈ సంవత్సరం రెట్టింపు ప్రగతి సాధింసోం



దమ్మాయిగూడా ,జనవరి 27,నేతాజీ రిపోర్టర్:మేడ్చల్ జిల్లా దమ్మాయిగూడా మున్సిపాలిటీ 8వడివిజన్ అభ్యర్థిగా గెలుపొంది ప్రమాణస్వీకారం చేసినేటికీ సంవత్సరం ముగిసిన సందర్భంగా గౌరవ రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని స్వప్నహరిగౌడ్ తెలిపారు.

ఈసందర్భంగా స్వప్న హరిగౌడ్ మాట్లాడుతూ గడిచిన సంవత్సర కాలంగా ప్రకృతి వైపరీత్యాల కారణంగా భారీ వర్షాలు,కరోన కారణంగా చాలా వెనకబడి ఉన్నామని ఎలాంటి అభివృద్ధి జరగలేదని మంత్రి ఆశీషులతో ఈ సంవత్సరం రెట్టింపు ప్రగతి సాధించడానికి మంత్రి గారి సహకారం ఉంటుందని ఆమె తెలిపారు.

# ఉద్యోగుల సమస్యలు పరిష్కారిస్తాం

హైదరాబాద్ జనవరి 27 (న్యూస్ పల్స్)తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అభివృద్ధిలో ఎంతో ముందుకు పోతుందని మంత్రి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. హైద్రాబాద్, రవీంద్రభారతిలో గ్రూప్1 ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 2021డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రి శ్రీనివాస్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గ్రూప్1ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యులు,ఉద్యోగ సంఘాల నాయకుల తో కలిసి మంత్రి డైరీని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్యోగుల సంక్షేమం పట్లా



చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో ముఖ్యమంత్రి కేసీఆర్ తో కలసి పనిచేసిన గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అని ఆయన గుర్తుచేశారు.ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్యోగ సంఘాల నాయకులను పిలిపించి వారి సమస్యలు పరిష్కరిస్తానని చెప్పారు అని అన్నారు.దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు ఒకే ఉద్యోగుల పిన్షన్ విధానం ఉండేవిధంగా తీసుకురావాలని ముఖ్యమంత్రి కేసీఆర్ కృషిచేస్తున్నారు.పీఆర్సీని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నివిధాలుగా సంప్రదింపులు జరిపి న్యాయం చేస్తారని శ్రీనివాస్ గౌడ్ అన్నారు.ఆంధ్రనుండి ఇప్పటికే తెలంగాణ ఉద్యోగులను చాలావరకు వెనుకకు తెప్పించారు.ఇంకెవరైన ఉంటే వారందరిని త్వరలో రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు ఆల్రెడీ చీఫ్ సెక్రటరీకి ఆదేశించారు.ప్రభుత్వానికి చెడ్డపేరు రాకుండా ఉద్యోగులు కృషిచేయాలని కోరారు.ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్, రాష్ట్ర సాధనకు కృషి చేసి సాధించిన తెలంగాణ కోసం ప్రాణం ఇస్తాం అని అన్నారు.నీళ్లు, నిధుల, నియామకాల్లో బ్రహ్మాండంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పని చేస్తున్నారని వారు స్పష్టంచేశారు.రాష్ట్రానికి ఎన్నో అవార్డులు వస్తున్నాయంటే ఉద్యోగుల పనితీరు కూడా బాగుందని వారు అభినందించారు.

# కమిషనర్ మంగమ్మపై కలెక్టర్‌కు ఫిర్యాదు



జవహర్ నగర్ ,జనవరి 27,నేతాజీ రిపోర్టర్:మేడ్చల్ జిల్లా,జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ నేతి. మంగమ్మపై కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన మెజార్టీ trs కార్పొరేటర్లు డిప్యూటీ మేయర్ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో గత కొంతకాలంగా కమిషనర్కు కార్పొరేటర్లకు విభేదాలు జరుగుతుండడంతో trs కు చెందిన డిప్యూటీ మేయర్ 18మంది కార్పొరేటర్లు కమిషనర్ను బదిలీ చేయాలని కోరారు. కమిషనర్ మంగమ్మ అనవసరంగా పోలీస్ స్టేషన్ లో కేసులు బనాయిస్తుందని అభివృద్ధికి సహకరించడం లేదని కమిషనర్ ను బదిలీ చేయాలని కోరామన్నారు.రేపు మునిసిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ను కలుస్తామన్నారు.

# మద్యం మత్తు..అతివేగంగా డ్రైవింగ్ యువకుడితోపాటు మహిళ దుర్మరణం

శంషాబాద్ జనవరి 27 (న్యూస్ పల్స్)రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలో ఓ యువకుడు మద్యం మత్తులో తనబైక్‌పై బీభత్సంసృష్టించి ఓ మహిళ మృతికి కారణం కావడం తోపాటు తానుకూడా మృతి చెందాడు. ఈ సంఘటన శంషాబాద్ మండలం పెద్దతూప్రగ్రామం ప్రధానరహదారిలో చోటుచేసుకుంది.కులకచర్లమండలం అంతారం గ్రామానికి చెందిన శ్యామ్ అనే యువకుడు ఫుల్‌గా మద్యంసేవించి తనహీరో హోండా స్ప్లెండర్ బైక్ పై వెళుతూ సాక్రీ అనే మహిళను ఢీకొట్టాడు.మితిమీరిన వేగంతోఉన్న బైక్అదుపుతప్పి పక్కనేఉన్నా విద్యుత్‌స్తంభంను ఢీకొట్టడంతోశ్యామ్ కూడా మృత్యువాతపడ్డాడు. స్థానికులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించడంతో శ్యామ్, సాక్రి బలమైన గాయాలతో పడిపోయిఉన్నారు. వెంటనేవిషయాన్ని శంషాబాద్ రూరల్ పోలీసులకుచెప్పడంతో సంఘటనస్థలానికి చేరుకున్న పోలీసులు ఇద్దరుమృతి చెందినట్లు గుర్తించారు. పోలీసులు ఇద్దరిమృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తంఉస్మానియా మార్చురీకి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి ప్రముఖ వైద్యులు చిట్నెని రఘు



జగిత్యాల జనవరి 27 (న్యూస్ పల్స్)మెట్ పల్లి పట్టణంలోని హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ సమీపంలోని శ్రీ లక్ష్మి హాస్పిటల్ (పాత నిత్యసాయి హాస్పిటల్)ఆధ్వర్యంలో గురువారం 28వతేదీన ఉచితవైద్య శిబిరం నిర్వహిస్తునున్నట్లు, పట్టణ మరియు పరిసరగ్రామప్రజలు ఇట్టి ఉచితవైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆసుపత్రి నిర్వాహకులు ప్రముఖవైద్యులు డాక్టర్ చిట్నెని రఘు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మూత్ర సంబంధిత వ్యాధులు, స్త్రీలకుసంబంధించిన గర్భసంచి రుతుచక్రవ్యాధులు వాటివల్ల కలిగే సమస్యలు అండాశయం ఇన్ఫెక్షన్లు వంటి వాటిని ఉచితంగా వైద్య సేవలు అందిస్తామని ఆయన తెలిపారు. స్కానింగ్ పరీక్షలు కూడా ఉచితంగా అందిస్తున్నామని వివరించారు. ఈ వైద్య శిబిరానికి ప్రముఖ స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ చిట్నెని హేమా రఘు, గర్భిణీ స్త్రీల వైద్యనిపుణులు సిహెచ్ మాధురి లు హాజరై తమ సేవలను ఉచితంగా అందిస్తారని తెలిపారు.ఈనెల 28వ తేదీన నిర్వహించే ఈఉచిత వైద్యశిబిరాన్ని స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, మరిన్ని వివరాల కోసం 8331083555,9949049994,9020544471 సంప్రదించవచ్చునని డా. చిట్నెని రఘు తెలిపారు.

# భర్త ఇంటిముందు ధర్నా

కామారెడ్డి జనవరి 27, (న్యూస్ పల్స్)కామారెడ్డి జిల్లా కేంద్రంలోని అశోక్ నగర్ కాలనీలో భర్త ఇంటిముందు భార్య ధర్నాకు దిగింది. జిల్లా కేంద్రానికి చెందిన పైడి నవీన్ కుమార్ తో వేముల వాడకు చెందిన అరుణతో 2017 అక్టోబర్ 6 న వివాహం జరిగింది. పెళ్లి సమయంలో 14 లక్షల నగదు, 23 తులాల బంగారం వరకట్నం ఇవ్వడంతో పాటు ఆడపడుచు కట్నం కింద 50 వేలు ఇచ్చారు. పెళ్ళైన పదిరోజుల నుంచి అరుణ పట్ల మామ సురేందర్ వింత ప్రవర్తన బయటకువచ్చింది. ఆరు నెలలుగా ఇబ్బందులు ఎదుర్కొన్న అరుణ, ఆరోగ్యం బాగలేక ఇంటికి వెళ్లింది. తిరిగి వచ్చేసరికి భర్తకు వేరొక అమ్మాయితో పెళ్లి చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలుసుకుంది. గత 2020 లో భర్త ఇంటిముందు అరుణ ఆందోళనకు దిగింది. అయినా పరిష్కారం కాలేదు. బుధవారం నాడు మరోసారి ఇంటిముందు బైఠాయించింది. ప్రాణం పోయినా న్యాయం జరిగే వరకు కదిలేది లేదని అరుణ అంటోంది.

# రాజస్థాన్ లో వసుంధర కాలం ముగిసినట్టేనా

